విశాలాంధ్ర

ప్లాస్టిక్ వద్దు పేపర్ వాడాలి

దోర్నాల అటవీ శాఖ అధికారి విశ్వేశ్వరరావు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్లాస్టిక్ వద్దు, పేపర్‌తో తయారు చేసిన వాటిని వాడాలని దోర్నాల అటవీ శాఖ అధికారి విశ్వేశ్వరరావు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన దోర్నాల్లోని స్థానిక నటరాజ్ సెంటర్ నుండి గణపతి చెక్‌పోస్ట్ వరకు, వివిధ దుకాణాలలో, హోటల్స్ వద్ద ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల జరిగిన నష్టాల గురించి వివరించారు. కనుక ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ సంచులు వాడకుండా, పేపర్ సంచులు, వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

రైతు ఉత్పత్తి సంఘాలకు శిక్షణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రిలయన్స్ ఫౌండేషన్, స్కిల్ గ్రీన్ సంస్థ వారు ఆధ్వర్యంలో శనివారం స్థానిక హరిత రిసార్ట్‌లో రైతు ఉత్పత్తి సంఘాలకు చెందిన సీఈఓ సుకు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. రైతు ఉత్పత్తి సంఘాల అభివృద్ధికి సంబందించిన వివిధ అంశాలు - వ్యాపార ప్రణాళిక, మార్కెటింగ్, చట్టపరమైన అనుసరణలు, రైతు సంఘాల అభివృద్ధిని ప్రభావితం చేసే అంశాలు పైన స్కిల్ గ్రీన్ సంస్థ ప్రతినిధులు వివరించారు. మరియు రిలయన్స్ ఫౌండేషన్ వారిచే రైతు ఉత్పత్తి సంఘాలకు అయిందిస్తున్న సహకారాన్ని అభినందించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రకాశం పుల్సేస్, నవ్య ఆంధ్ర, రైతు వికాస మరియు ప్రకాశం ఎఫ్ బిఓకి సంభందంచిన మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సివిస్ పురం రోడ్డులో స్వయంకృషి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రమును వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్‌లు శనివారం ప్రారంభి ంచారు. వారు మాట్లాడుతూ స్వయం సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవలను అభినందించారు. కార్య క్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షులు గట్ల విజయ భాస్కర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, గోవిందయ్య, శ్రీను స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

రికవరీ ఫోన్ బాధితుడికి అందజేత

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన జెడ్డా సుభాష్ చంద్రబోస్ తన సెల్ఫోనును పోవటం వల్ల స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. శనివారం ఆ సెల్ ఫోన్ బాధితుడికి దోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు అందజేయడం జరిగింది. జెడ్డా సుభాష్ చంద్రబోస్ తిమ్మాపురం గ్రామానికి చెందిన వ్యక్తిది గత సంవత్సరం సెల్ ఫోను పోయినది అని, దోర్నాల పోలీస్ స్టేషన్ నందు తెలియజేయగా దాన్ని కంప్యూటర్ ఆపరేటర్ మహిళా కానిస్టేబుల్ అయిన పి రమణమ్మ సెల్ ఫోన్‌ను ట్రేస్ చేసి పోయిన వ్యక్తికి సెల్ ఫోన్ అప్పగించడం జరిగింది.

గాజులపల్లి మాలకొండారెడ్డి నివాళి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన గాజులపల్లి మాలకొండారెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న మండల వైసీపీ అధ్యక్షులు గంగాసాని హుస్సేన్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, కాంట్రాక్టర్ మునగల వెంకట్ రెడ్డి, మందిరెడ్డి రామ సుబ్బారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు మాలకొండ రెడ్డి ప్రార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళు లర్పించారు.

వృద్ధులకు అన్ని వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని సంజీవిని అనాధ వృద్ధా శ్రమంలో ఉండే వృద్ధులకు అన్ని వసతులు కల్పించి జాగ్రత్తగా చూసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి దేవేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక పిఆర్ కాలనీలోని సంజీవని అనాధ వృద్ధాశ్రమంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ న్యాయవిజ్ఞాన సదస్సులో ఆశ్రమంలో ఉన్నటువంటి 10 మంది నిరాశ్రయుల గురించి,వారి ఆహార సదుపాయాల గురించి, ఆరోగ్యం గురించి,వారిని చూడటానికి వారి బంధువులు ఎవరైనా వస్తున్నారా అని, అలాగే వారికి అందుతున్నటు వంటి పూర్తి సదుపాయాల గురించి జడ్జి దేవేంధర్‌రెడ్డి డైరెక్టర్ రాజ శేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ జైల్ నందు జరిగిన ఆకస్మిక తనిఖీలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ ఖైదీలతో మాట్లాడుతూ క్షణి కావేశంలో చేసే తప్పులకు జైల్ జీవితం గడుపుతూ, మీ పిల్లల భవిష్యత్తును మీరు పాడు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె.రవి ప్రకాష్ బాబు, ఎం.పిచ్చయ్య యాదవ్, ఇంచార్జి జైల్ సూపరిం టెండెంట్ పి.రవీంద్రనాథ్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధరావు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

సహకార రంగం నిర్వీర్యం దిశగా జగన్ పాలన

- అమూల్‌ను తెచ్చి పాడి రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం
- ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో సహకార రంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా జగన్ పాలన సాగిస్తున్నాడని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని కళ్యాణీ కాన్ఫిరెన్స్ హాలులో శనివారం సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ధాన్యం రైతుల సమస్య, పాడి రైతుల సమస్య, అమూల్‌కు సహకార ఆస్తులను దారాదత్తం చేయటాన్ని వ్యతిరేకిస్తూ కార్యాచరణ నిమిత్తం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త కిసాన్ మోర్చజిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కెవివి ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమూల్ డెయిరీని రాష్ట్రంలోకి తీసుకువచ్చిన జగన్ రాష్ట్ర పాడి రైతులను బలిచేసే కార్యక్రమం చేపట్టాడన్నారు. పాదయాత్ర సందర్భంగా జగన్ రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సహకార రంగంలో ఉన్న చక్కెర మిల్లులను, డెయిరీలను ఇతర సహకారరంగంలో ఉన్న ప్రతి ఒక్కదాన్ని కాడతామని, పరిరక్షిస్తామని, వాటికున్న అప్పులను తామే తీరుస్తామని సమ్మబలి కాడన్నారు. రాష్ట్రంలో ఒకప్పుడు 30 చక్కెర ఫ్యాక్టరీలు ఉంటే, వాటిలో సహకార రంగంలో 10 చక్కెర మిల్లులకు గాను కేవలం ఒక్కటి మాత్రమే విశాఖ పట్నం జిల్లా చోడవరంలో నడుస్తుందన్నారు. సహకార రంగానికి చేయూతనిచ్చింది ఎక్కడో చెప్పాలని ముఖ్యమంత్రి జగన్‌ను డిమాండ్ చేశారు. జగన్ అధికార చేపట్టి నాలుగు సంవత్సరాలు నిండాయన్నారు. ఈ సమయంలో సహకార రంగంలో నడుస్తున్న పలు ఫ్యాక్టరీలు మూతపడ్డాయని, వాటిలోపనిచేస్తున్న కార్మికులు జీతాలు లేక, ఫ్యాక్టరీ నుండి రావాల్సిన బకాయిలు రాక రోడ్డున పడ్డారన్నారు. ఫ్యాక్టరీకి పంటను తోలిన రైతాంగానికి బకాయిలు రాక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సహకార రంగాన్ని కాపాడతాము, చక్కెర ఫ్యాక్టరీలను కాపాడతామన్న ముఖ్యమంత్రి వీటికి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేరెన్నిక కల్గిన విజయడెయిరీని సహకార రంగంలో నిలిపేందుకు కురియన్ ఎన్నో సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. కాని నేడు అదే డెయిరీని ఎలా మింగాలా అని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందన్నారు. అందు కోసం గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకువచ్చిందన్నారు. కర్ణాటక తరహాలులో రాష్ట్రంలోని పాల రైతులను ఇస్తానన్న రూ.4 బోనస్ ఎక్కడా అని ప్రశ్నించారు. సంగం డెయిరీ మాజీ ఛైర్మన్ కిలారి రాజన్‌బాబు మాట్లాడుతూ దేశంలో పాడిపంట రెండు కళ్లులాంటివన్నారు. ఎన్ని కార్పోరేట్ సంస్థలు వచ్చినా,ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా రైతాంగానికి మేలు చేయాలంటే పంటలకు గిట్టుబాటు ధరులు వచ్చినప్పుడే సాధ్యమవుతుందన్నారు. అది కోఆపరేటివ్ రంగంతోనే సాధ్యమన్నారు. కోఆపరేటివ్ రంగంలో చిన్నచిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలిగాని, దాన్ని మించిన వ్యవస్థ మరోకటి లేదన్నారు. అముల్ అంటే డెయిరీ కాదన్నారు. అముల్ అంటే ఆనంద్ మిల్క్ యూనియన్ ప్రొడెక్ట్స్ అన్నారు. ప్రభుత్వం అముల్ తో ఒప్పందం కుదుర్చుకోవటం అవగాహన లోపంతో కూడుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గాని,అధికారులుగాని సక్రమంగా స్టడీ చేయలేదన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అముల్‌ను తీసుకువచ్చి సహకారం రంగాన్ని మొత్తాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఒంగోలు డెయిరీని నాశనం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష్య,ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు, వడ్డే హనుమారెడ్డి, సుబాబుల్, జామాయిల్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె వీరారెడ్డి, ఆచార్య రంగా కిసాన్ సంస్థ కార్యదర్శి చుంచు శేషయ్య, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, పాటిమీదపాలెం సహకార పాలకేంద్రం మాజీ అధ&ఓయక్షులు క్రిష్టిపాటి చెన్నపరెడ్డి, లింగంగుంట సహకార పాలకేంద్రం మాజీ అధ్యక్షులు మన్నం కేశవరావు, కొప్పోలు సహకార పాలకేంద్రం మాజీ అధ్యక్షులు కాట్రగడ్డ నాగేశ్వరరావు, చీర్వానుప్పలపాడు సహకార పాలకేంద్రం మాజీ అధ్యక్షులు చుండూరి శ్రీరామమూర్తి, తెల్లబాడు సహకార పాలకేంద్రం మాజీ అధ్యక్షులు మలిపెద్ది మురళీధరరెడ్డి, కరవది గ్రామానికి చెందినపాడి రైతు వి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ తమ్మినేని సీతారాంకు మంత్రి స్వాగతం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్పీకర్ తమ్మినేని సీతారాం శ్రీశైలం దైవ దర్శనానికి వెళుతూ మార్గమధ్యంలోని దోర్నాల వెలుగొండ గెస్ట్ హౌస్ వద్దా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్పీకర్ తమ్మినేని సీతారాంకు స్వాగతం పలికారు. అనంతరం మండల వైఎస్సార్ సీపీ నాయకులు, వైయస్సార్సీపీ మండలాధ్యక్షుడు గంటా రమణారెడ్డి, మాజీ జెడ్పీటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, గంటా గురువారెడ్డి, ఎంపీపీ భర్త గుమ పద్మజ యల్లేష్, సన్నిధి కిషోర్ కుమార్‌లు తమ్మినేని సీతారాం, మరియు రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం తమ్మినేని సీతారాం, రాష్ట్ర పురపాలక పట్టాభివృద్ధి శాఖ మంత్రి, సురేష్, నాయకులు, ఆంధ్ర కేసరి వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని, స్థానిక వెలుగొండ గెస్ట్ హౌస్‌లో ఆంధ్రకేసరి చిత్రపటానికి పూల వాళ్ళు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు, గంటవానిపల్లి సర్పంచ్ భర్త వెంకటేశ్వర్‌రెడ్డి, ఒంటెరు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు పంచాయితీ వాకంవారిపల్లెకు చెందిన మునగల మాల్యాద్రిరెడ్డి, రమణమ్మ దంపతుల కుమారుడు రాజమోహన్‌రెడ్డి వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు టిటిడి పాలక మండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి మండలం అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు

- ఎంపీపీ మేడూరి వెంకట్రావు

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలపరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరు కానీ అధికారులపై నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపిపి మేడూరి వెంకట్రావు ఎంపిడిఓ టి. వీరభద్రా చారిని అదేశించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. అజెండాపై సమీక్ష అనంతరం ఎంపిపి ప్రసంగించారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ గత సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలపై ప్రగతి నివేదికలతో తదుపరి సమావేశాలకు హాజరు కావాలని అదేశించినట్లు గుర్తు చేశారు. అందులో భాగంగానే అన్ని శాఖల అధికారులకు అధికారికంగా సర్క్యులర్ జారీ చేశామని తెలిపారు. అయినప్పటికీ ఉద్దేశ పూర్వకంగా కొందరు కీలక అధికారులు సమావేశనికి రాకపోవడం సభను అగౌరవ పరచడమేనని అన్నారు. మండలంలో అత్యధికంగా రెవెన్యూ పరమైన సమస్యలు ఉన్నాయన్నారు. గతంలో జరిగిన అనేక సమా వేషాలలోను రెవెన్యూ పరమైన సమస్యలు చర్చకు వచ్చాయి అన్నారు. అలాంటి సమస్యలు పరిష్కరించాల్సిన కీలక అధికారి ఒక సీనియర్ అసిస్టెంటను పంపించి ముఖం చాటే యడం బాధాకరం అని ఆవేదన చెందారు. ప్రగతి నివేదికలతో రాణి అధికారులపై నిబంధనల మేరకు కఠినంగా వ్యవహరించక తప్పేలా లేదన్నారు. సభను అగౌరవ పరచిన అధికారుల వ్యవహారం సరళిపై జెడ్పి లో ప్రస్థావిస్థానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి చెన్ను విజయ, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకం - రీసర్వే

విశాలాంధ్ర-గిద్దలూరు : జగనన్న శాశ్విత భూహక్కు-భూరక్ష పథకం రిసర్వే కార్యక్రమాన్ని శాసనసభ్యులు అన్నా రాంబాబు శనివారం ప్రారంభించారు. గిద్దలూరు నగరపంచాయతీ పరిధిలోని నంద్యాల రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు ఏర్పాటు చేసిన డ్రోన్ ద్వారా రీ సర్వేను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ఈ రీసర్వే కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించా లన్నారు. ఆధునిక పరికరాలతో డ్రోన్ కెమెరా ద్వారా సర్వే చేపట్టి తరువాత క్షేత్ర స్థాయిలో రెవిన్యూ,సర్వే సిబ్బంది హద్దులు నిర్ణయిస్తారన్నారు. రైతుల సమక్షంలో వివాదాలు లేకుండా సర్వే పూర్తి చేసి విస్తీర్ణంను పక్కాగా నిర్ధారిస్తున్నారన్నారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా జగనన్న శాశ్విత భూహక్కు మరియు భూరక్ష పథకం - కింద భూహక్కు పత్రాల్లో క్యూ అర్ కోడ్, మ్యాపుల ఫోటోలు, విస్తీర్ణం, సర్వే నెంబర్లతో సహా అన్ని వివరాలు ముద్రిస్తారన్నారు. క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే రైతులు,యజమానులు తమ భూముల పూర్తి వివరాలు ఇందులో అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు, యజమానులు ఎటువంటి ఆందోళన, సందేహాలకు గురికానవసరం లేదన్నారు. అన్ని వివరాలతో ఉన్న హక్కు పత్రాలను పొందేలా అధికారులు ఈ హక్కు పత్రాలను సిద్ధం చేసారన్నారు. విడతల వారీగా రైతులకు ఈ హక్కు పత్రాలు అందచేస్తారన్నారు. ముందుగా ఎమ్మెల్యే అన్నాను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, తాసిల్దార్, కౌన్సిలర్లు, రెవిన్యూ,నగర పంచాయతీ అధికారులు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

6ఉ7ఎ ౧ాూ+జు ూదీ పీూ×చీ (20-05 ౧ాూ.జూం**విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ :** ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ప్రకాశం భవనంలో ఉన్న విగ్రహానికి స్థానిక ఎం.ఎల్.ఏ బాలినేని శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాట యోధునిగా ప్రకాశం పంతులు చూపిన తెగువ, పరిపాలనాధక్షునిగా ఆయన ప్రతిభ, విశేషాలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకాశం పంతులు స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తామని. కలెక్టర్ చెప్పారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు లాయర్ పేటలో ప్రకాశం పంతులు కాంస్య విగ్రహం ఉన్న ప్రాంతానికి "ప్రకాశం పంతులు సెంటర్‌గా పేరు పెట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అక్కడ ఉన్న రోడ్డుకు కూడా ప్రకాశం పంతులు రోడ్డు అని నామకరణం చేస్తూ ప్రత్యేక ఆర్చి నిర్మిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, మేదర కార్పొరేషన్ ఛైర్మన్ లలితా నాంచారమ్మ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ బాషా, ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు, ఇన్చార్జ్ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

స్థానిక మామిడిపాలెంలోని ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ ప్రాంగణంలోని భద్రతా ఏర్పాట్లపై నెలవారీ తనిఖీలలో భాగంగా ఆయన పరిశీలించారు. గోదాము తాళాలకు వేసిన సీలును, సెక్యూరిటీ పరమైన రికార్డులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విషయాల్లో నిబంధనల ఉల్లంఘన జరుగకుండా చూడాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విషయాలలో విబంధనల ఉల్లంఘన జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఆయన జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయితీల కమిషనర్లతో ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవిన్యూ, ఇంజనీరింగ్ సెక్షన్లు, టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం, పచివాలయాల సేవలు, స్పందన కార్యక్రమాల నిర్వహణపై మున్సిపాలిటీల వారీగా ఆరా తీశారు. ఆస్తి పన్ను లక్ష్యం మేరకు వసూలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనధికార నిర్మాణాలను గుర్తించి యజమా నులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అనధికార లేఔట్లను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ అనుమతి పొందిన లేఔట్ వివరాలను అన్ని సచివాలయాల నోటీసు బోర్డులలో డిస్ప్లే చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ భూములకు ఎట్టి పరిస్థితులలోనూ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘన జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మున్సిపాలిటీల పరిధిలోని భూములను డ్రోన్ల ద్వారా సర్వే చేయాలని ఆయన ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ ప్రణాళికా బద్ధంగా జరగాలని చెప్పారు. ట్యాంకర్ల ద్వారా జరిగే నీటి సరఫరాపై ఆధారపడ్డ ప్రజలకు వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలిపేలా మున్సిపల్ కార్యాలయాలలో ప్రత్యేక కాల్సెంటర్లు కచ్చితంగా ఉండాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. వేసవి దృష్ట్యా ప్రజలకు ఉపశమనం కలిగేలా స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు సరఫరా చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ మధుకుమార్ ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర మున్సిపాలిటీలు, నగర పంచాయతీల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే ఎస్‌బీఐ లక్ష్యం

- అమరావతి సర్కిల్ మేనేజర్ ఓం నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటమే తమ లక్ష్యం అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ ఓం నారాయణ శర్మ అన్నారు. ఒంగోలులోని దక్షిణ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రిటైల్ ఎసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్‌ను గుంటూరు జోన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఓం నారాయణ శర్మ మాట్లాడుతూ, ఆర్ఏసిపిసి కేంద్రం ఏర్పాటు వల్ల రిటైల్ రుణాల మంజూరు వేగవంతం అవుతుంది అన్నారు. గృహ, వ్యక్తిగత, వాహన, విద్య రుణాలను ఈ కేంద్రం పరిశీలించి మంజూరు చేస్తుందన్నారు. దీనివల్ల రుణాల మంజూరు వేగవంతం కావడంతోపాటు ఖాతాదారులకు రుణ సేవలు సేవలు మరింత సులభతరం అవుతాయి అన్నారు. జిల్లాలోని అన్ని భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖలకు చెందిన రిటైల్ రుణాలకు సంబంధిం చిన దరఖాస్తులు అన్నింటిని ఈ ఆర్ఏసిపిసి సెంటర్ ప్రాసెస్ చేస్తుందని తెలిపారు. విద్య రుణాలకు సంబంధించి 7.5 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండా తమ బ్యాంకు అందజేస్తుం దన్నారు. ఐఐటి, నిట్ వంటి సంస్థలలో సీటు వచ్చిన విద్యార్థులకు 30 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండా విద్యా రుణం అందజేస్తున్నామన్నారు. విదేశాల్లో చదివే విద్యార్థులకు కోటిన్నర వరకు రుణము అందజేసే అవకాశం ఉందన్నారు. అలాగే, మంచి క్రెడిట్ స్కోర్ ఉన్న ఖాతాదారులకు వడ్డీలో రాయితీ కూడా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ మేనేజర్ ఎస్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పీ.టీ. వెంకట్రావు, ఆర్ఏసిపిసి చీఫ్ మేనేజర్లు మాలకొండయ్య, రవికుమార్, చీఫ్ మేనేజర్లు పి.వీ.ఎన్ ప్రసాద్, జవ్వాది రాజ్ కిరణ్, శ్రీనివాస రావు, పీ.వీ.ప్రసాద్, హెచ్ఆర్ మేనేజర్ శ్రీ చంద్ర, పీ.బీ.చంద్రశేఖర్, వీ.శ్రీనివాసరావు, వేణు బాబు, సునీల్ లక్ష్మీనారాయణ, వివిధ బ్యాంకు శాఖలో మేనేజర్లు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగస్తులకు సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల కేంద్రమైన వెలిగండ్లలో సిండికేట్ బ్యాంకు నందు పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ అయినా మేనేజర్ షేక్ బాజీవలి, ప్రసన్నలను వైఎస్ఆర్సిపి నాయకులు ఏర్రేబోయిన నాగూర్ యాదవ్ సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు బ్యాంకు లావాదేవీల అంతరాయాలు కలవకుండా నిరంతరం సేవలందించి కష్టమర్ల మనలను పొందిన బ్యాంకు మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్లకు ఖాతాదారులు ఎల్లవేళలా రుణపడి ఉంటారని మీరు చేసిన సేవలను ఎప్పటికీ మరువలేరని వీరు ఇక్కడ నుండి బదిలీ కావడం కొంత బాధ కలిగిస్తున్నప్పటికీ సాధారణ బదిలీలు వారికి తప్పవని అన్నారు. పరుశురాము, ఉపాధ్యాయులు మల్లెబోయిన రమణయ్య, ఆదినారాయణ మాల కొండయ్య తోటి ఉద్యోగస్తులు బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఆంధ్రరాష్ట్ర తొలిముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తి ప్రధాత అని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం తొలి వైస్ చాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం పంతులు 66వ వర్ధంతిని తన స్వగ్రామమైన వినోదరాయినిపాలెం లో నిర్వహిం చారు. ఈసందర్భంగా జరిగిన సభకు బివిఎస్ పి ఎం డిగ్రీకాలేజి కరస్పాండెంట్ బైరపనేని సూర్య నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రకాశంపంతులు జీవిత విశేషాలు వివరించారు. చిన్నతనంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ప్రపంచస్థాయిలో మంచిగుర్తింపు పొందారన్నారు. సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలచిన దీరోదాత్తుడని కొని యాడారు. ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ చాన్సలర్‌గా తన స్వంత మండలమైన నిడమానూరుకు దగ్గరగా రావడం ఆనందంగా ఉందన్నారు. తద్వార 50సంవత్సరాల పాటు చెప్పుకొనే విదంగా యూనివర్శిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రిజస్ట్రారు బి.హరిబాబు మాట్లా డుతూ ప్రకాశం పంతులు జీవిత చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవా లన్నారు పరిచయం అవసరం లేనివ్యక్తి టంగుటూరి అన్నారు. లాయర్‌గా ముఖ్యమంత్రిగా పనిచేసి తనకంటు ఏమిమిగిలిచ్చుకోని మహోన్నత వ్యక్తి అన్నారు. తొలుత గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అతిదులను గ్రామస్తులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఘట్టమనేని అశోక్ బాబు, విజయభారతి బిఇడి కాలేజి ఒంగోలు కరస్పాండెంట్ ఉన్నం చంద్రరావు, ఆర్కెజాలిస్ట్ జ్యోతి చంద్రమౌళి, వెంకటేశ్వరావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీల్లో స్వచ్ఛ సర్వేక్షన్ కమిటీ పరిశీలన

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారి సూచనలతో వెలిగండ్ల సర్వేక్షన్ గ్రామీణ 2023లో భాగంగా మండల స్థాయి కమిటీ సభ్యులు మూడు టీములుగా ఏర్పడి టీం లీడర్ పంచాయతీ కార్యదర్శి షేక్.షకీలా, టీమ్ మెంబర్ గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం, టీమ్ మెంబర్ యస్ హైజి (డ్వాక్రా) గోన సోనియాలు శనివారం రామలింగాపురం, రామగోపాలపురం, గన్నవరం, గ్రామపంచాయతీల నందు ఉన్న మౌలిక సదుపాయాలు ఎస్ డబ్ల్యూ ఎం, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్‌లను పరిశీలించి పారిశుధ్య కార్మికులకు సూచనలు ఇవ్వడం జరిగినది, తదుపరి గ్రామ ప్రజలతో మాట్లాడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, గిరిధర్, వెల్ఫేర్ అసిస్టెంట్ మేఘన, జనార్దన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం లక్ష్మి, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు వాలంటీర్లు పాల్గొన్నారు.

బహుజనుల 'బోను'లో వైసీపీని నిగ్గదీస్తాం

ఒంగోలు ఆత్మగౌరవ సభలో ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ నాయకుల ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-ఒంగోలు : నాలుగేళ్ళ వైకాపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, శిరోముండనాలపై రానున్న ఎన్నికల్లో బహుజనుల బోనులో వైకాపా ప్రభుత్వాన్ని నిలదీస్తామని పలువురు దళిత, గిరిజన, మైనార్టీ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. శనివారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో ఆంధ్ర ప్రదేశ్ బహుజన ఆత్మగౌరవ సమితి ఆధ్వర్యంలో సభ జరిగింది. సభలో పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటు దళిత గిరిజన సంఘాల నాయకులు ప్రసంగించారు. ఆత్మ గౌరవ సమితి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలుగు నేలపై కనీ, వినీ ఎరుగని రీతిలో వైకాపా ప్రభుత్వం కింది కులాలపై పగ పట్టిందని, డాక్టర్ సుధాకర్ నుండి డాక్టర్ అచ్చన్న వరకు, అబ్దుల్ సలాం నుండి హాజీరా వరకు లెక్కకు మించిన హత్యలు, అత్యాచారాలు జరిగాయని ధ్వజమెత్తారు. కేవలం నాలుగు సంక్షేమ పథకాలను క్రింది కులాల వారికి ఎరగా వేసి, వారిని కట్టడి చేయొచ్చనే భ్రమలో ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. అందుకే శవాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుని ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించ లేక పోయిందని ఆరోపించారు. డాక్టర్ సుధాకర్ ఆత్మ సాక్షిగా వైకాపా పీడ తొలగించేందుకు, దళిత, గిరిజన కులాల ముందుకు రావాలని బాలకోటయ్య పిలుపునిచ్చారు. మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ షుబ్లీ మాట్లాడుతూ దళిత, గిరిజన సంఘాతో మైనార్టీలు కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్నారు అని ప్రకటించారు. దగాపడ్డ కులాలన్నీ కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దళిత, మైనార్టీ కులాలో నాయకుల కొరత ఉందని, ఏవరో వస్తారు,ఏదో చేస్తారన్న భావన బాధిత కులాలకు మంచిది కాదన్నారు. దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కరవది సుబ్బారావు, పందిటి మోహన్, సిపిఐ నాయకులు సర్దార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎద్దు శశాంక్ భూషణ్, దళిత మహాసభ నాయకులు పాలడుగు విజేంద్ర బహుజన్, బీఎస్పీ నాయకులు తాటిపత్తి వెంకటస్వామి, నవతరం పార్టీ నాయకులు రావు సుబ్రహ్మణ్యం, నవక్రాంతి పార్టీ నాయకులు కనకం శ్రీనివాసరావు, దళిత బహుజన వేదిక నాయకులు వంగిపురం రెడ్డన్న, రాజకీయ విశ్లేషకులు వేములపల్లి విఠల్, లోక్ సత్తా నాయకులు మహమ్మద్ రఫీ, హైకోర్టు న్యాయవాది వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు

అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పది అంశాలతో ఒంగోలు డిక్లరేషన్ విడుదల

పిడికెడు ఆత్మగౌరవ గర్జన సభలో దళిత గిరిజన మైనార్టీ సంఘాలు 10 అంశాలతో కూడిన ఒంగోలు డిక్లరేషన్ విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు ఒంగోలు డిక్లరేషన్‌పై స్పందించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎస్సీ ఎస్టీలకు చెందిన 27 రకాల సంక్షేమ పథకాలకు చట్టబద్ధ కల్పించాలని,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్ళించకుండా వారి సంక్షేమానికి, వారి నివాస ప్రాంతాల అభివృద్ధికి మాత్రమే తప్పనిసరిగా ఖర్చు చేయాలి. పెరుగుతున్న జనాభా కారణంగా ఏటా 10% నిధులు పెంచాలి. సబ్ ప్లాన్ కు కాలపరిమితి రద్దు చేసి చట్ట బద్ధత కల్పించాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై హత్యలు, అత్యాచారాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. దోషులను చట్టబద్ధంగా శిక్షించాలి. ఒక్కొక్క బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారంలో ఇవ్వాలన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కొరకు ప్రైవేట్ రంగం రిజర్వేషన్లు కల్పించాలని, 1986 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని గట్టిగా అమలు చేయాలి. మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేసి రివ్యూ చేయాలన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'అన్నా'

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం జంగంగుంట్ల గ్రామంలో దేశిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కూతురి వివాహానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు హాజరై నూతన వధూవరులైన గాయత్రి, కాసిరెడ్డిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకులు జివి శివారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కథలు చెప్పించుట, కథలు చదివించుట, చదరంగంలో మెలుకువలు నేర్పించుట మరియు యోగాసనములు నేర్పించుట వ్యక్తిత్వ వికాసం గురించి తెలియచేయుట జరిగినది. దేశభక్తి గీతాలు, శ్లోకాలు మరియు వ్యక్తిత్వ వికాసం గురించి గోళ్ళ అపర్ణ నేర్పించుట జరిగినది.

ప్రతి విద్యార్థి స్పోకెన్ ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రతి విద్యార్థి స్పోకెన్ ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలని స్పోకెన్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మారుతిగుప్త పేర్కొన్నారు. శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకులు వర్ధనరాజు ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులచే కథలు చెప్పించడం, విద్యార్థులచే చిత్రలేఖనం వేయించారు. ఈ శిబిరంలో మొత్తం 26 మంది విద్యార్థులు హాజరైనట్లు వర్ధనరాజు తెలిపారు.

జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తర్లుపాడు : తెలుగుదేశం పార్టీ పునర్వైభవానికి ముఖ్య కారకుడు కాబోతాడని మండల టిడిపి యూత్ నాయకులు సంయుక్తంగా పేర్కొన్నాడు. మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక బస్టాండ్ కేంద్రంలో టిడిపి మండల యూత్ నాయకుల ఆధ్వర్యంలో జూనియర్ నందమూరి తారక రామారావు 40వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. యూత్ నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ చిన్న వయసు నుండి జూనియర్ ఎన్టీఆర్కు కూచిపూడినాట్యం, భరతనాట్యం అంటే మక్కువ ఎక్కువ. దీంతో సినీ రంగంలో అతి తక్కువ వయసులో ఆయన తాత గారి ద్వారా రంగప్రవేశం చేసి పౌరాణిక, సాంఘిక పరమైన సినిమాలే కాక మాస్, క్లాస్ సినిమాలతో బాక్స్ బద్దలు కొట్టి రెండు తెలుగు రాష్ట్ర ప్రజల హృదయాలను ఆకర్షించుకున్న ఏకైక వ్యక్తి జూనియర్ ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కేక్, స్వీట్, హాట్ తోపాటు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల యూత్ సభ్యులు పొదిలి కృష్ణ, జి రాజు, జి సాయి కృష్ణ, పొదిలి పాండు, కొంగని పోలయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : నందమూరి నటసింహం నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ

వైద్యశాలలో రోగులకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. తన నటనతో, నడవడికతో తెలుగు ప్రేక్షకుల మన్ననలను పొందుతూ దూసుకుపోతున్న ఎన్టీఆర్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం వర్ధిల్లాలని అభిమా నులు కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మెంటా ఆనంద్, పెరమన విజయ్ కుమార్, నాగమల్లి, గుబ్బ అఖిల్, నాగరాజు, నవీన్, కృష్ణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మొగుడే కాల యముడా?

- హత్య చేసింది భర్తేనా..
- స్నేహితుడు పాత్ర ఏమిటి?

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని జిల్లాలపాడు గ్రామానికి వెళ్లే ప్రదేశంలో హత్యచేసిన రాధా కేసులో సూత్రధారి ఎవరు అనే కోణంలో పలు రకాల అనుమానాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి. తన భర్త కాలయముడుగా మారినట్లు ప్రజలు ఆలోచిస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచార మేరకు సాఫ్ట్వేర్ ఉద్యోగస్తుడైన కోటామోహన్‌రెడ్డి ఆమెను చంపి ఉంటాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. రాధా స్నేహితుడు కాశిరెడ్డిని అనుమాని స్తున్నప్పటికీ ఆర్థిక లావాదేవీలు కారణమని అనుకుంటున్న తరుణంలో మరొక కోణం వెలుగులోనికి రావడం గమనార్హం. హత్య జరిగిన రోజు ఆ కారులో ఆమె భర్త మోహన్‌రెడ్డి కూడా ఉన్నట్లు సీసీటీవీ కెమెరాలో కారు వచ్చే ఆగినప్పుడు ఆమె రెండు అడుగులు వెనక వేయడం గమనించి ఉంటారు. ఆ కారులో ఆమె భర్త ఉన్నట్లు తెలుస్తుంది. చంపటంలో అతనే కీలకమని అనుమానిస్తున్నారు. ఆమె స్నేహితుడు కాశిరెడ్డి

కూడా ఆ కారులో ఉన్నాడా లేదా అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఏదేమైనాప్పటికీ ఆమె పిల్లలు అనాథలుగా మారి తల్లిదండ్రులు లేని జీవితాన్ని గడపవలసి వస్తుందని వారి బంధువులు ఆవేదన చెందుతున్నట్లు ప్రస్తుతం మోహన్‌రెడ్డి పోలీస్ కస్టడీలో ఉన్నట్లు సమాచారం అందుతుంది. చంపేందుకు ప్రేరేపించిన విషయాలు ఏమైనా ఉన్నాయా ఆమె భర్త ఒక్కడే చంపి ఉంటాడా లేక ఎవరెవరు ఈ హత్యలో పాల్గొనే ఉంటారు అనే కోణంలో విచారణ సాగుతున్నట్లు తెలుస్తుంది.

షమీమాకు జగనన్న ఆణిముత్యం అవార్డు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి షేక్.షమీమా జగనన్న ఆణిముత్యం జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికైంది. ఈ ఏడాది ఇంటర్ సీఈసీ ఫలితాల్లో 938 మార్కులు సాధించటంతో షమీమా ఈ అవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.అనురాధ తెలిపారు. తోటి విద్యార్థులు షమీమాను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు షమీమాను అభినందించారు.

పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంకు చెందిన వైసీపీ నాయకులు చేదుళ్ల రమణారెడ్డి మనువడి పుట్టినరోజు వేడుకల్లో గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. అనంతరం చిన్నారిని ఎత్తుకొని ఆశీర్వదించారు.

జగనన్న ఆణిముత్యాల అవార్డుకు హర్షిత ఎన్నిక

విశాలాంధ్ర-కొమరోలు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పరీక్షలలో కడియాల హర్షిత 573 మార్కులు సాధించి జగనన్న ఆణిముత్యాలు అవార్డుకు ఎన్నికైనట్లు, నియోజకవర్గంలో రెండవ స్థానంలో నిలిచినట్లు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు విశ్వరూపచారి తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం అమ్మాయికి అభినందనలు తెలిపారు.

యువకుని ఆత్మహత్య

విశాలాంధ్ర-మద్దిపూడి : ఆన్లైన్లో బెట్టింగ్ అలవాటు పడి నష్టపోయిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. ఎస్సై అంకమ్మరావు కథన ప్రకారం మండలంలోని పన్నూరుకు చెందిన కరేదు రామ ఆంజనేయులు ఆన్లైన్‌లో బెట్టింగ్ అలవాటుబడి ఆర్థికంగా నష్టపోయాడు. తల్లిదండ్రులు మందలించడంతో శుక్రవారం ద్విచక్ర వాహనంపై బయలుదేరి, గ్రామ శివారులోని చెత్త సంపద కేంద్రం, షెడ్యూల్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం కుటుంబ సభ్యులు మృతదేహానికి గుర్తించారు. రామాంజనేయులు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-మద్దిపూడి : స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ట్రినిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గురజాల యోగు తెలిపారు. ఈ శిబిరంలో రక్త పోటు మధుమేహం రోగులకు డాక్టర్లచే రోగ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేశామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ప్రజలకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించామన్నారు. వైద్య శిబిరానికి మంచి స్పందన కలిగిందని రోగులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు అని అన్నారు.

గంగవరం యోగా నిలయానికి మైక్‌సెట్ అందజేత

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో నిర్వహించబడుతున్న యోగా శిక్షణ నిలయానికి ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు శనివారం మైక్ సెట్ బహూకరించారు. యోగా శిక్షణ నిలయంలో క్లాసుల నిర్వహణ నిమిత్తం మైక్ సెట్‌ను తాటికొండ శ్రీనివాసరావు యోగా శిక్షణ నిలయ గురూజీ శ్రీరామ్ గురూజీకి అందించారు. ఈ కార్యక్రమంలో యోగ నిలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

చైతన్యానంద స్వామిని కలసిన ఎంపీపీ

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు సోమవారం చైతన్యానంద స్వామిని కలిశారు. చైతన్యానంద స్వామి దీవెనలు పొంది ఆయనకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగవరం యోగా శిక్షణ నిలయం గురూజీ శ్రీరామ్ గురూజీ, యోగ నిలయ నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రకాశం భవనంలో కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన ఎస్‌హెచ్‌జి ఉమెన్ ఎంటర్ ప్రైజెస్‌పై బ్యాంకర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్ జరిగింది. దీనిలో సెర్ప్/డి.ఆర్.డి.ఏ. ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే ఉమెన్ ఎంటర్‌ప్రైజెస్, యూనిట్స్ గ్రౌండింగ్‌కి సంబంధించిన విషయాలపై చర్చించి లక్ష్యాలను నిర్ణయిం చారు. 1.రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు 1900 యూనిట్లను ప్రతి మండలం నుంచి 50 ఏర్పాటు చేసి వీటికి పి.ఎం.ఈ.జి.పి, పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలన్నారు. వీటి రుణాల విషయం లో అన్ని బ్యాంకులకు టార్గెట్ ఇవ్వడం జరిగింది. రూ.2 లక్షల కంటే తక్కువ మొత్తం కలిగిన యూనిట్లను 48100 ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగినది. వీటికి స్త్రీ నిధి, ఉన్నతి, సి.ఐ.ఎఫ్, బ్యాంకు రుణం, ఎఫ్.పి.ఓ. మొదలగు వాటి నుండి నిధులు సమకూర్చాలని నిర్ణయించారు.

నేడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

- ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం
- వృద్ధులు, అనాథలకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామపంచాయతీ పరిధిలో గల గుంటి గంగక్షేత్రంలోని కాపు కళ్యాణ మండపం నందు ఆదివారం 21వ తేదీ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు నిర్వహించడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సర్వం సిద్ధం చేశారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు ఒంగోలు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి), కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబ శివరావు, కనిగిరి మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, దర్శి మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జి.ఎరిక్షన్ బాబు, సంతనూతల పాడు మాజీ శాసనసభ్యులు జిఎన్ విజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య తదితరులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఒంగోలు హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ జి రవికుమార్ సహాయ సహకారాలతో నిర్వహించబడుతుందని, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, తదుపరి రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం వృద్ధులకు అనాథలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొని దీనిని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

క్షేత్ర సహాయకుల నియామకం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో నూతనంగా ఏర్పడిన పంచాయతీలైన వేములబండ, బృందావనం తండాలకు నూతన క్షేత్ర సహాయకులను అధికారులు నియమించారు. వేముల బండ పంచాయతీకి క్షేత్ర సహాయ కుడిగా దుగ్గినేని వెంకటేష్, బృందావనం తండాకు పంచాయ తీకి హునేశ్వర్ నాయక్‌లకు ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా శనివారం నియామక పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గిట్టుబాటు కూలి వచ్చే విధంగా పనులు కల్పించాలన్నారు. నిష్పక్షపాతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కే కొండయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అశోక్, మాజీ సర్పంచ్ రామా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని గొబ్బూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి ఆధ్వర్యంలో పచ్చిరొట్ట పంటల విత్తనాలు రైతులకు 50 శాతం సబ్సిడీలో అందజేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఇదేవిధంగా మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్ర పరిధిలో పచ్చిరొట్టె విత్తనాలు సబ్సిడీలో అందజేయడం జరుగుతుందని ఇప్పటివరకు బుక్ చేసుకున్న రైతులకు తెప్పించి ఇవ్వడం జరుగుతుందని ఇంకా ఎవరికైనా రైతులకు కావాలి అంటే రైతు భరోసా కేంద్ర సిబ్బంది దగ్గరికి వెళ్లి బుక్ చేసుకోవాలని,పచ్చి రొట్టె పంటలు విత్తనాలు రేట్లు ఈ విధంగా ఉన్నాయని జీలుగలు క్వింటా 7,900 కాగా 50% సబ్సిడీలో 3,950కి రైతులకు అందజేయడం జరుగుతుందని అదేవిధంగా జనుములు క్వింట 8,400కాగా 50% సబ్సిడీలో 4200 రూపాయలకు, పిల్లిపెసర విత్తనాలు క్వింటా7,760కాగా రైతులకి 50% సబ్సిడీలో 3,880 రూపాయలకి అందజేయడం జరుగుతుందని కావలసిన రైతులు వెంటనే మీ రైతు భరోసా కేంద్రం దగ్గరికి వెళ్లి డబ్బులు కట్టి బుక్ తీసుకోవాలన్నారు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది రాధ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

డబ్బులు ఇస్తేనే మస్టర్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు అంతులేకుండా పోయింది. పని చేస్తే అధికారులకు సగం కూలీలు సగం అనే పద్ధతిలో కొనసా గుతున్నప్పటికీ పోయే అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా పుల్లలచెరువు మండలంలోని నాయుడుపాలెం గ్రామం (ఎస్సీ పాలెం) జాబ్ కార్డు నంబర్ 040027 ముటుకూరి పెద్ద నాసరయ్య మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించాలని ప్రభుత్వం వారు సూచిస్తున్నారు. ఈ సంవత్సరం గాను నేను 25 రోజులు పనికి వెళ్ళినా హాజరు వేయాలంటే వారానికి రెండు వందల రూపాయలు డబ్బులు ఇవ్వాలని కోరారు. నేను మొత్తం 1200 రూపాయలు ఇచ్చినాను అయినా నాకు ఐదు రోజులు పని దినాలు మాత్రమే కల్పించినారు. సంబంధిత అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

జగనన్న ఇళ్లను ప్రారంభించాలి

- ఎంపీడీఓ రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలకేంద్రమైన పుల్లల చెరువులో జగనన్న ఇళ్లను వెంటనే ప్రారంభించాలని ఎంపిడివో రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జగనన్న లేఅవుట్1,2 లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ఎంపిడివో రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఇల్లు కట్టుకొనేవారు ఎవరైనా ఉంటే హౌసింగ్ అధికారులను సంప్రదించి వెంటనే శంకుస్థాపన హౌసింగ్ అధికారులు రిజిస్ట్రేషన్ చేసిమ్యాపింగ్ చేస్తారన్నారు. లే అవుట్1లో10 మంది, లే అవుట్2లో 11 మంది ఇళ్ళు కట్టుకోవడానికి ముందుకొచ్చారన్నారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ బేస్మెంట్ కు 70 వేల నగదు, 4 కట్టల సిమెంట్, పిల్లర్లు వేసుకొంటే మూడు ట్రక్కుల ఇసుక ఇవ్వడం జరుగుతుం దన్నారు. రూఫ్ లెవెలకు ముప్పై కట్టల సిమెంట్, ఒక ట్రిప్పు ఇసుక, నలభైవేల నగదు, 142 కేజీల స్టీల్, శ్లాబుకు 20 కట్టల సిమెంట్, 142 కేజీల స్టీల్, 20 నుండి 30 వేల నగదు ఇస్తారని ఆయన తెలిపారు. మొత్తంమీద ఒక్కొక్క ఇంటికి 90 సిమెంట్ కట్టలు, 440 లేజీల స్టీల్ 4 ట్రిప్పుల ఇసుక, ఇవన్నీ పోను నగదు, ఉపాధిహామీలో 30వేల నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు. పొదుపు కట్టే మహిళ లుంటే ఒక్కొక్క మహిళకు వెలుగు పథకం ద్వారా 35 వేల రూపాయల రుణం ఇస్తారన్నారు. ఇల్లు కట్టుకునే వారు వెంటనే ఫౌండేషన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కె.జానకి రఘు, ఈవోఆర్డీ బాలునాయక్,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి,వెలుగు ఏపీఎం నూనె.వెంకటయ్య, వీఆర్వో వెంకటసుబ్బయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బొద్ధి కూరపాడులో పర్యటించిన బాదం

విశాలాంధ్ర-తాళ్లూరు : మౌమిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాదం మాధవరెడ్డి శనివారం మండలంలోని బొద్ధికూరపాడు గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పులి వెంకట రమణారెడ్డి కుమార్తె ప్రగతి రెడ్డి వివాహ మహోత్సవానికి బాదం మాధవరెడ్డి హాజరయ్యారు. నూతన వధువు ప్రగతి రెడ్డిని ఆశీర్వదించారు. మండల వైసీపీ కన్వీనర్ ఐ.వేణుగోపాల్ రెడ్డి, గ్రామ వైసిపి నాయకులు ఎం ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇటీవల తాళ్లూరు మండలంలో జరిగే కార్యక్రమాలకు మౌమితా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాదం మాధవరెడ్డి హాజరవుతూ ఉండడం అతని వెంట వైసిపి నాయకులు కొందరు హాజరు కావడం రాజకీయ ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

'ఉపాధి' కూలీలకు కనీస వసతులు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

విశాలాంధ్ర-టంగుటూరు : ఉపాధి హామీ కూలీలకు ఉన్న వసతులన్ని తొలగించి ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విమర్శించారు. శనివారం మండలంలోని కందులూరులో ఉపాధి కూలీల పని ప్రదేశంలో ఆయన పర్యటిం చారు. ఆయనతో కూలీలు మాట్లాడుతూ తమకు ఈపాటికే ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలని రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలో 100 రూపాయల పని చేస్తే 30 రూపాయలు సమ్మర్ అలవెన్స్ గా ఇచ్చే వారిని, మంచినీళ్లకు ఐదు, పలుగుకు 15, తట్టా, పారకు ఐదు రూపాయలు చొప్పున ఇచ్చేవారని వాటిని ప్రస్తుతం ఇవ్వట్లేదని తెలిపారు. లీటర్ మంచినీళ్లు తెచ్చుకుంటే పని ప్రదేశానికి వచ్చేసరికి అయిపోతున్నాయన్నారు. అరగంట పని చేస్తే ఒంటిలో ఉన్న నీరంతా చెమట రూపంలో పోయి నీరసం వస్తుందని తెలిపారు. ఇంటికి వెళ్లే వరకు మళ్లీ మంచి నీళ్లు తాగే అవకాశం లేదని తీవ్రమైన ఎండలకు డిహైడ్రేషన్ గురవుతున్నామని తెలిపారు. అయినా కనీస వేతనాలు రావట్లేదని సకాలంలో వేతనాలు అందట్లేదని తెలిపారు. కూలీల వేదనను విన్న ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకున్నదని అందుకే కొత్తగా సౌకర్యాలు కల్పించకపోగా, ఉన్న వాటిని మొత్తాన్ని రద్దు చేస్తుందని తెలిపారు. ఇంత తీవ్రమైన ఎండల్లో కనీసం సేద తీరేందుకు గతంలో టెంట్లు ఇచ్చే వారిని, ప్రథమ చికిత్స బాక్సులు అందజేసే వారిని, మజ్జిగ ఓఆర్ఎస్ ద్రావణం లాంటివి అందుబాటులో ఉంచే వారిని తెలిపారు. వాటన్నిటినీ ప్రభుత్వం దూరం చేసి ఉపాధి హామీ పనులకు కూలీలు రాకుండా చేసే చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఇప్పటికే జిల్లాలో ఇద్దరు వడదెబ్బకు గురై పని ప్రదేశంలోనే మరణించారని అలాంటి వారికి కనీసం ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా, కేవలం 50 వేలు మాత్రమే ఇస్తున్నారని ఆయన తెలిపారు. కేవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు విమోజన్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కూలీలకు గడ్డ పలుగులు ఇవ్వడం లేదని, వాటికి కేటాయించిన డబ్బు ఏమవుతుందని ప్రశ్నించారు. సాంకేతిక పరంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ అమలులో చేసిన మార్పుల వల్ల కూలీలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మస్టర్ సీటు తెలుగులో లేనందున కూలీలు హాజరు వేసుకోవటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే మస్టర్ సీట్లు తెలుగులో ఇవ్వాలని కోరారు. పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు తీయాలని, దానికి నెట్వర్క్ లేకపోవడం, ఆ టెక్నాలజీ ఫోన్లు కూలీలకు లేక నానా యాతన పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి అనాలోచిత చర్యలు మానుకోవాలని ఆయన కోరారు.